బాధిత జర్నలిస్టు ఉపేందర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

గాయపడిన జర్నలిస్టుకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

జనగామ చౌరస్తా, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు కాసాని ఉపేందర్‌ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. జనగామ మండలం ఎర్రకుంట తండా వద్ద ఆదివారం ఎమ్మెల్యే పల్లాపై కాంగ్రెస్ గూండాలు రాళ్లు, కోడిగుడ్లు, టమాటలు, పూల కుండీలతో జరిపిన దాడిలో బీఆర్ఎస్ నాయకులతోపాటు జర్నలిస్టు ఉపేందర్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఎడమ కన్ను, ఎడమ భుజం భాగంలో గాయాలైన ఉపేందర్‌కు మెరుగైన వైద్యం అందిస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి హామీనిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇర్రి రమణారెడ్డి, గద్దల నర్సింగ రావు, బాల్దె సిద్ధిలింగం, కొమ్ము రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, సతీశ్, మచ్చ కుమార్ ఉన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని కేశిరెడ్డిపల్లిలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆనారోగ్యంతో మృతి చెందిన రిక్కల బుచ్చమ్మ, తాళ్లపల్లి నర్సమ్మ , సాత్విక ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, నాయకులు మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఇమ్మడి యాకంరెడ్డి, ఇమ్మడి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, దామెర రాములు, ఇమ్మడి మధుసూదన్‌రెడ్డి, నర్ర దామోదర్‌రెడ్డి, సంతోష్, మహేశ్‌రెడ్డి, గాలి బాలరాజు, బాపిరాజు, అనిల్, ప్రశాంత్, సతీశ్‌రెడ్డి, ప్రశాంత్, వినోద్, వినయ్, బాల రాజు, నర్సింహులు, గాలి తిరుపతి, యాకంరెడ్డి పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి : ఎస్సై

కరుణాపురంలో మాట్లాడుతున్న ఎస్సై నవీన్‌కుమార్

చిల్పూరు, జనవరి 27 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని కరుణాపూర్ బస్టాప్ సమీపంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి వాహనాదారులతోపాటు యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడుతూ వాహనానికి సంబంధించి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. అతివేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇంద్రాచారి, నాయకులు వద్దుల కుమార్, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎస్సై హమీద్

బచ్చన్నపేట, జనవరి 27: సైబర్ నేరాల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై హమీద్ అన్నారు. సోమవారం మండల కేం ద్రంలోని దుర్గామాత దేవాలయం వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై హమీద్ మాట్లాడుతూ 80 శాతం మంది ప్రజలు సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. అపరిచితులు ఫోన్ చేసినా, వాట్సాప్‌లో లింకులు, ఓటీపీ పంపినా వాటిని వినియోగించొద్దన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

జనగామ చౌరస్తా, జనవరి 27 : మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు విద్యార్థులకు బోధించాలని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాణాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో కాల వివేకం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. వరాహస్వామికి స్వర్ణ కిరీటదారణ చేశారు. ఆధ్యాత్మిక రంగంలో యాదాద్రి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య చేస్తున్న సేవలను చిన్నజీయర్‌స్వామి కొనియాడారు. అనంతరం ఆకెళ్ల జయకృష్ణ, ఉన్నవ శ్రీనివాసాదిత్య, ఫణివర కుమార్, బట్టర్ సుందర ప్రహ్లాదచారి, తిరువెంగలాచారి, నరసింహ రామ సిద్ధాంతి, సీతారామ, శ్రీనాథ్ సిద్ధాంతిని సన్మానించారు. కార్యక్రమంలో యాదాద్రి దేవస్థానం ప్రధానార్చకుడు గౌరీబట్ల సత్యనారాయణ శాస్త్రి, శ్రీనివాసాచార్య, సుబ్రహ్మణ్య శర్మ, మనోహర శర్మ, యోగేశ్వర సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తెలంగాణ ఉద్యమకారుల మండల కార్యవర్గం

పాలకుర్తి, జనవరి 27: తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షుడిగా మండలంలోని చెన్నూరుకు చెందిన నారగోని సోమన్నను ఎన్నుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సంఘం రాష్ట్ర చైర్మన్ గోదుమల కుమారస్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎడవెల్లి దండయ్య, సలహాదారులుగా కట్కోజు ఉపేంద్రాచారి, ఉపాధ్యక్షులుగా అయిరేండ్ల మార్కండేయ, గుగులోత్ రాములు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కడారి సోమన్న, కో ఆర్డినేషన్ కన్వీనర్‌గా పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చీటూరి రామచంద్రం, ప్రచార కార్యదర్శిగా గాదెపాక యాకయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలను నేరవేర్చేలా తాము కృషి చేస్తామని స్పష్టం చేశారు.

చేనేత సెల్ మండల అధ్యక్షుడిగా రాజేశ్వర్

చిల్పూరు, జనవరి 27 : చేనేత సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని మల్కాపూర్‌కు చెందిన సాంబారి రాజేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సామల పరమేశ్వర్ సోమవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. రాజేశ్వర్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపాలిటీగా స్టేషన్‌ఘన్‌పూర్

- శివునిపల్లి, చాగల్ విలీనం
- అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- స్పెషల్ ఆఫీసర్‌గా కృష్ణారెడ్డి నియామకం

స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణ వ్యూ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 27 : నియోజకవర్గ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీగా అధికారికంగా సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఏడేళ్ల స్థానిక ప్రజల కల నెరవేరింది. హైదరాబాద్-వరంగల్ హైవేతో విస్తరించిన స్టేషన్‌ఘన్‌పూర్‌లో రైల్వే స్టేషన్ ఉంది. గత సీఎం కేసీఆర్ పాలనలోనే స్టేషన్ ఘన్‌పూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలుపుకుని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2018 ఎన్నికల ముందు నాటి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటిగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 12,271 మంది. శివునిపల్లి జనాభా 8,242 మంది. వీటిని కలిపి మున్సిపాలిటీగా మార్చాలని భావించారు. 2023 ఫిబ్రవరి 27న హనుమకొండ జిల్లా వేలేరు మండలం సొడషపల్లిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటిగా మారుస్తామని, ఇందు లో శివునిపల్లి, చాగల్లు గ్రామాల ప్రజల అభిప్రాయాలు తీసుకుని ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ నేపథ్యంలో 2023 అసెంబ్లి ఎన్నికలలోపే మున్సిపాలిటీగా ప్రకటన వస్తుందని అందరూ ఊహించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మున్సిపాలిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు. అనంతర పరిణామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మున్సిపాలిటీ ప్రకటన ఆలస్యమైంది. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పలు సమావేశాల్లో స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా మారుస్తామని, త్వరలో ప్రకటన వెలువడుతుందని తెలిపారు. దీంతో గత డిసెంబర్ 20న మంత్రి శ్రీధర్‌బాబు స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించారు, పది రోజుల క్రితం గవర్నర్ ఆమోదంతో మున్సిపాలిటీగా మా రుస్తూ గెజిట్ విడుదల చేశారు. ఈ నేపథ్యం లో సోమవారం స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా మారుస్తూ అధికారింగా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఆశలు నెరవేరాయి.

స్పెషల్ ఆఫీసర్‌గా కృష్ణారెడ్డి బాధ్యతలు

కృష్ణారెడ్డి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న కృష్ణారెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా మార్చేందుకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మంత్రు లు కొండా సురేఖ, సీతక్కకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు మున్సిపాలిటీగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పొలాలు

ఏడునూతులలో రైతులకు తప్పని కష్టాలు

ఏడునూతులలో ఎండుతున్న పొలాలు

కొడకండ్ల, జనవరి 27 : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా సాగునీరు అందక రైతుల పంట పొలాలు ఎండుతున్న వైనం మండలంలోని ఏడునూతులలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. ఏడునూతుల నుంచి పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామానికి వెళ్లే రోడ్డుపై విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. వీటిని సంబంధిత అధికారులు సరిచేయలేదు. ఈనే పథ్యంలో నాలుగు రోజుల క్రితం రాత్రివేళ ఈ రూట్‌లో డీసీఎం వెళ్లగా చీకట్లో విద్యుత్ తీగలు తగిలి తెగాయి. ఈ క్రమంలో ప్రమాదం నుంచి బయటపడగా తెల్లవారు జామున చూసిన రైతులు విద్యుత్ ప్రసారాన్ని నిలిపివేయించడంతో ప్రమాదం తప్పింది. లేకుంటే మూగ జీవాలకు ప్రా ణనష్టం జరిగేది. అయినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తెగిన విద్యుత్ లైన్‌ను పునరుద్ధరించకపోవడంతో సుమారు 25 ఎకరాల్లోని పొలాలకు బోరు బావుల ద్వారా రైతులు నీరందించలేకపోతున్నారు. నాలుగు రోజుల నుంచి నీరందించకపోవడంతో వరి ఎండిపోతున్నదని రైతులు వివరించారు. మరోవైపు సమీపంలోని నర్సరీలో మొక్కలకు సైతం నీరు పెట్టలేని పరిస్థితి నెలకొందని పలువురు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు వివరించినా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇన్‌చార్జి ఏఈ రాకేశ్‌ను వివరణ కోరగా పొలాల్లో స్తంభాలు వేయాలంటే అక్కడి రైతులు అడ్డుపడుతున్నారని తెలిపారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

విద్యుత్ వైర్లు తెగిన విషయాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చెప్పినం. గురువారం నుంచి నేటి వరకూ సమస్యను పరిష్కరించడం లేదు. త్వరగా కరెంటు వస్తే మా పొలాలకు నీరు పెడుతం. లేకుంటే వరి పంట ఎండిపోతుంది. ఉన్నతాధికారులు వెంటనే స్పం దించి విద్యుత్ లైన్‌ను పునరుద్ధరించాలి

.– ఎల్లికట్టె సోమన్న, రైతు, ఏడునూతుల

కల్యాణ్‌కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 27 : మండలంలోని చాగల్‌కు చెందిన బూర్ల కల్యాణ్‌కు ఇన్నోవేషన్ అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి ఏటా ప్రత్యేక ఆవిష్కరణల కోసం కృషి చేసే వారిని గుర్తిస్తూ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందజేస్తున్నది. బూర్ల కల్యాణ్ కాలేజ్ కనెక్ట్ పేరుతో రూపొందించిన డిజిటల్ ప్లాట్‌ఫాంలో పుస్తకాలు కొనుగోలు చేయడం, విక్రయించడం, అభ్యసనం వంటి పీచర్లు రూపొందించాడు. దీంతో అవార్డు లభించిందని కల్యాణ్ తెలిపారు. దీంతో తన బాధ్యత పెరిగిందని వివరించారు. కాలేజ్ కనెక్ట్ ప్లాట్ ఫాంను మరింత అభివృద్ధి చేసి, ఎక్కువ మందికి ఉపయోగపడేలా కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు సాంకేతికతను చేరువ చేయడమే తన ధ్యేయమని కల్యాణ్ పేర్కొన్నారు.

గుర్తింపు కార్డులు అందిస్తున్న గట్టయ్య

మహిళా మత్స్యకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ

జనగామ రూరల్, జనవరి 27 : మండలంలోని శామీర్‌పేటలో నూతనంగా ఏర్పాడిన మహిళా మత్స్య కారుల సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ నీల రాజు, గ్రామ అధ్యక్షుడు నిమ్మల స్వామి, నాయకులు చేర్యాల సత్యనారాయణ, గువ్వ ఉప్పలయ్య, పిట్టల రవీందర్, గుర్రాల సిద్ధులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి : పీఆర్‌టీయూ

దేవరుప్పులలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దేవరుప్పుల/బచ్చన్నపేట/ రఘునాథపల్లి/ కొడ కండ్ల, జనవరి 27: కాంట్రీబ్యూటరీ పెన్షన్(సీపీఎస్) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్‌స్కీం (యూపీఎస్) అమ లు చేసేందుకు యత్నిస్తున్నదని, దీనిని తాము వ్యతిరేకిస్తున్నట్లు పీఆర్‌టీయూ నాయకులు తెలిపారు. సీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం దేవరుప్పులలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు అం బటి అంజయ్య, తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలన్నారు. నాయకులు మెతుకు రాజు, కీమా, రామన్న, వెంకన్న, జ్ఞానానంద కీర్తి, చంద్రశేఖర్, వెంకటేశ్ పాల్గొన్నారు. మరోవైపు పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి నేతృత్వంలో బచ్చన్నపేటలో తహసీల్దార్ ప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందించారు. మండల అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి సంతోష్‌కుమార్, నాయకులు తుమ్మ సారయ్య, నరేంద్రచారి, బాలరాజు, వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు. రఘునాథపల్లిలో సంఘం మం డల అధ్యక్షుడు పరిపూర్ణాచారి నేతృత్వంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మండల బాధ్యులు సురేశ్, రవీందర్, జయకృష్ణ, శ్రీధర్‌గౌడ్, కమలాకర్, ప్రభాకర్, కవిత, రజిని, రేణుకా, రజిత తదితరులు పాల్గొన్నారు. కొడకండ్లలో తహసీల్దార్‌కు సంఘం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రమౌలి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిగాని వేణు, సురేశ్‌రెడ్డి, పసునూరి ఉమేశ్ పాల్గొన్నారు.

ట్యాంకుబండ్‌పై పాపన్న విగ్రహా ఏర్పాటుకు కృషి

పాలకుర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జనవరి 27: బహుజనుల పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి నూతన క్యాలెండర్‌ను కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్థుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, పొడిశెట్టి వెంకన్న, గిరగాని సమ్మయ్య, తాళ్ల సోమనారాయణ, కమ్మగాని నాగయ్య, బాలగాని యాకయ్య, కోల లక్ష్మణ్ పాల్గొన్నారు,

వేడి నీళ్లు పడి పాపకు తీవ్రగాయాలు

తరిగొప్పుల, జనవరి 27: వేడినీళ్లలో పడి పాపకు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని అంకుషాపూర్‌కు చెందిన పైసా ప్రశాంత్ కుమార్తె సభూరి(3) ఆదివారం (హీటర్) వేడి నీళ్లలో పడి తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వైద్యానికి సుమారు రూ.2 లక్షలు అవసరమవుతాయని డాక్టర్లు తెలిపారు. పేదవారిమైన తమకు దాతలు సెల్ నంబర్ 939 8113256కు గూగుల్‌పే ద్వారా సాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

పజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 27 : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 'ప్రజావాణి' నిర్వహించారు. అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి 42 మంది నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం కొత్తపల్లిలో కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్‌టీఐ యాక్ట్ ప్రతినిధులు వీరమల్ల సాంబారావు, ఎర్రం శ్రీనివాస్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. పాలకుర్తి మండలం దుబ్బ తండాకు చెందిన బానోత్ బుజ్జి రిజర్వాయర్ సర్వే నంబర్ 278లో తన రెండు గుంటల భూమికి సంబంధించిన పరిహారం డబ్బులు ఇప్పించాలని కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన సబ్బని పాండు 11 గుంటల భూమి పట్టా మార్పిడి చేయాలని అర్జీ సమర్పించారు. లింగాల ఘనపురం మండలం జీడికల్‌కు చెందిన కెంగర్ల అజయ్ ఎంసీహెచ్‌లో ల్యాబ్ అటెండెంట్‌గా దరఖాస్తు చేస్తే తొలి మెరిట్ జాబితాలో మూడో స్థానంలో ఉండగా, తుది జాబితాలో తన పేరు రాలేదని తెలిపారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. జఫర్‌గడ్ మండలం తీగారంకు చెందిన గట్టుమల్లు కొనుగోలు చేసిన 20 గుంటల భూమిని అక్రమంగా కొందరు పట్టా చేసుకున్నారని, తనకు పట్టా ఇప్పించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. రఘునాథపల్లి మండలం కన్నాయపల్లికి చెందిన సోమిరెడ్డి తనకు జీరో కరెంట్ బిల్ సబ్సిడీ రావడం లేదని అర్జీ అందజేశారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, డీఆర్డీవో వసంత, కలెక్టరేట్ ఏవో మన్సూరీ, సీపీవో శ్రీనివాస్, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఏవో రామారావునాయక్, డీపీవో స్వరూప పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మున్సిపల్‌లో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఈ మేరకు పారిశుధ్య కార్మికులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారిశుధ్య కార్మికులకు పెద్ద పీట వేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలను అధికారులు అమలు చేయాలని కోరారు. ప్రజాపాలన వార్డు సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కోసం 185 మంది పారిశుధ్య కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ఏ ఒక్క వార్డులో కూడా పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మసిరాజు, కన్నారపు శంకర్, గుర్రపు లక్ష్మి, ప్రసాద్, రవి, సాయి, కిష్టయ్య, నాగరాజు పాల్గొన్నారు.

జనగామ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా పింకేశ్‌కుమార్

బాధ్యతలు స్వీకరిస్తున్న పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 27 : జనగామ మున్సిపల్ పాలక వర్గం ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్'గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పింకేశ్ కుమార్‌కు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

విద్యార్థులకు పుస్తకాలు ఇస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

దేవరుప్పుల, జనవరి 27: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ అందించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ హరికిషన్, రేవూరి రమణారెడ్డి సహకారంతో విద్యార్థులకు తమవంతు సహకారం అందించామన్నారు. విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్